నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 5 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మడికొండ సబ్‌స్టేషన్ కడిపికొండ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 2గంటల వరకు భట్టుపల్లి, కొత్తపల్లి, సైనిక్‌పురి, అమ్మవారిపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

రెగ్జిన్ షాపులో దొంగతనం

ఐనవోలు, జనవరి 5 : రెగ్జిన్ షాపులో దొంగతనం జరిగింది. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పంథిని శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న రెగ్జిన్, సీట్ల కవర్ల షాపులో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. డబ్బాలో ఉన్న సుమారు రూ.30 వేల విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు డబ్బా(షాప్) యాజమాని రేపల్లి సుమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

వేణు, అధ్యక్షుడు

ఎల్కతుర్తి, జనవరి 5 : మండలంలోని సూరారం గ్రామ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చల్లూరి వేణు, గౌరవాధ్యక్షుడిగా గుండేటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా కుర్ర వెంకటేశ్, కార్యదర్శిగా వేముల రమేశ్, కోశాధికారిగా మోటం చంద్రమౌళి, ప్రచార కార్యదర్శిగా ఎండీ ఇమ్రాన్, సభ్యులుగా చల్లూరి సదానందం, వేముల సదాశివుడు, ఎంజాల సంపత్, గాజుల భాస్కర్, గడ్డం అశోక్, కుర్ర మహేందర్‌ను ఎన్నుకున్నారు.

ప్రశాంత్‌నగర్ అభివృద్ధి కమిటీ..

నయింనగర్ : గ్రేటర్ 61వ డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ కాలనీ అభివృద్ధి కమిటీని ఎన్నికల అధికారి మిడివెల్లి పట్టాభి, సహధికారి ఆకుల నరసింహారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరి రవికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వాసం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పత్తి సంపత్, జాయింట్ సెక్రటరీగా సురేశ్ కుమార్, కోశాధికారిగా అశోక్, సభ్యులుగా శ్రీనివాస్, కోమల్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఉప్పల్ ఆటో యూనియన్..

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామ సీతారామ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా మున్నారపు రాజేందర్, ఉపాధ్యక్షుడిగా షేక్ బషీర్, కోశాధికారిగా జారతి వేణు, కార్యదర్శిగా గూడెల్లి శ్రీధర్, సభ్యులుగా సంపత్, సాధిక్, సదానందం, అశోక్, మల్లేశ్, అన్వర్ పాషా, అస్లాంపాషా, ఎండీ ఉమర్‌పాషా, శ్రీనివాస్, రజాక్, వెంకటేశ్, మొగిలి, ఎండీ యాకూబ్ ఎన్నికయ్యారు.

బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్, జనవరి 5 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌ను పరిపాలనాపరమైన కారణాలతో రద్దు చేసినట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దీన్ని గమనించి వినతులు, ఫిర్యాదులు ఇచ్చేందుకు బల్దియా ప్రధాన కార్యాలయానికి రావొద్దని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

CHANGE OF NAME

★I, **KHAJA MOINUDDIN MOHAMMED,** R/o.24-5-258, Fathima Nagar, Darga Rd, Kazipet Hanumakonda, TS-506004. Changed My Name As **KHAJA MOIUDDIN MOHAMMED, S/o. WAHAB MOHAMMED ABDUL.**
NT-337371

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అర్ధరాత్రి దాటితే అసాంఘిక కార్యకలాపాలే..

- గంజాయి బ్యాచ్‌లకు అడ్డాగా హనుమకొండ బస్‌స్టేషన్ జంక్షన్
- వ్యభిచారం జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు
- నెలకు మామూళ్లు ఫుల్.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత తెరిచే ఉన్న లాడ్జీలు, పాన్‌షాప్‌లు

నయింనగర్, జనవరి 5 : హనుమకొండ బస్‌స్టేషన్ ఏరియా అర్ధరాత్రి అయితే చాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నది. రాత్రి 12 దాటిందంటే మందుబాబులు తాగొచ్చి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాగే కొందరు గంజాయి తాగి నానా హంగామా చేసినా పోలీసులు పట్టించుకోరని పలువురు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యులతో వచ్చే వారు ఏమి అనలేక, పోలీసులపై నమ్మకం లేక ఫిర్యాదు చేయడానికి వెనుకడుగు వేస్తున్నట్లు తెలిసింది. బస్‌స్టేషన్ సమీపంలో రాత్రిళ్లు వ్యభిచారం జరుగుతున్నా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తున్నది. యువత చెడు వ్యసనాల బారిన పడి తమ కుటుంబాలకు దూరమవుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పలుమార్లు పత్రికల్లో వార్తలు, కథనాలు వచ్చినా పోలీసులు కట్టడి చేయకపోగా, మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులు వచ్చినప్పుడు షాపుల వాళ్లు షట్టర్లను మూయడం, వారు వెళ్లగానే మళ్లీ తెరుస్తారని తెలిసింది. ఇదంతా పోలీసుల సహకారంతోనే నడుస్తున్నదని పలువురు చెబుతున్నారు. బస్‌స్టేషన్ సమీపంలో 10 పాన్‌షాపులు ఉండగా, ఒక్కోషాపు నుంచి రూ.5వేల చొప్పున, 22లాడ్జీల నిర్వాహకులు రూ.5వేల చొప్పున, ఇందులో 2లాడ్జీల్లో వ్యభిచారం జరుగుతుండగా, వీరు రూ.10వేల చొప్పున, లిక్కర్ అమ్మేవారు ఒకరు రూ.5వేలు, మరొకరు రూ.10వేల చొప్పున మామూళ్లు ఇస్తారని విశ్వసనీయ సమాచారం. కమిషనరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న హనుమకొండ బస్‌స్టేషన్ వద్ద జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, వారికి సహకరిస్తున్న పోలీసులపై వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సమాచారం ఉంటే చెప్పండి..

- హనుమకొండ సీఐ సతీశ్

హనుమకొండ బస్‌స్టేషన్ సమీపంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని ఎవరికైనా సమాచారం ఉంటే మాకు చెప్పండి. వెంటనే రైడ్ చేస్తాం. రాత్రి సమయంలో పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతంలో గస్తీ కాస్తున్నారు. ఇప్పటి వరకు అటువంటి సమాచారం మాకు లేదు.

ఆత్మకూరు : ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

అర్హులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు/దామెర, జనవరి 5 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో, దామెర రైతు వేదిక వద్ద ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవోలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిల్లా రమణారెడ్డి, సదిరం పోషయ్య, గంగిడి శ్రీధర్‌రెడ్డి, దురిశెట్టి భిక్షపతి, పాలసాని అనీల్‌రెడ్డి, లింగయ్య, ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, మండల ప్రత్యేకాధికారి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

కరాటే పోటీలు ప్రారంభం..

పరకాల : కరాటే శిక్షణతో విద్యార్థుల్లో ఆత్మరక్షణ పెంపొందుతుందని ఎమ్మెల్యే రేవూరి అన్నారు. పట్టణంలోని మయూరి గార్డెన్స్‌లో క్రియేటివ్ కరాటే డూ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటేతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో క్రియేటివ్ కరాటే డూ క్లబ్ వ్యవస్థాపకుడు మాడ సంపత్‌కుమార్, పాపయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, బండి సారంగపాణి, గన్నోజు శ్రీనివాస్, గందె వెంకటేశ్వర్లు, కొయ్యడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

19న శ్రీవేమన భగవాన్ పుట్టినరోజు వేడుకలు

పోచమ్మమైదాన్, జనవరి 5 : త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ఈ నెల 19న శ్రీవేమన భగవాన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించనున్నారు. హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీ ఫేస్-2లోని రోడ్డు నంబర్-1లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

గూడ్స్ వాహనాల్లో ప్రయాణించొద్దు

దామెర, జనవరి 5 : ప్రయాణికులు గూడ్స్ వాహనాల్లో ప్రయాణించొద్దని ఎస్సై కొంక అశోక్ సూచించారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని దామెరలో గూడ్స్ వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించేటప్పుడు ఎటువంటి ప్రమాదం జరిగినా బీమా కంపెనీల నుంచి ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, తల్లిదండ్రులు పిల్లలకు బైక్‌లు అప్పగిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నిరసన దీక్షను ప్రారంభించి మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు బాబు

వరంగల్, జనవరి 5 : మున్సిపల్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనంగా రూ. 26 వేలు చెల్లించాలని సీఐటీయూ నాయకుడు సింగారపు బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన 48 గంటల నిరసన దీక్షను ఆదివారం రెండో రోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంతో పాటు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికలను క్రమబద్ధీకరించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయినప్పటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కార్మికులను ఓటు బ్యాంకుగా వినియోగించుకుని మోసం చేసిందన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కాగా, రెండు రోజుల నిరసన దీక్షల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు రూ.16,600, జవాన్లకు రూ.19వేల కనీస వేతనం చెల్లించాలని కమిషనర్‌ను కోరారు. కార్మికులకు పనిముట్లు అందజేయాలన్నారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సీఐటీయూ నాయకులు ఉప్పలయ్య, బరుపట్ల మహేశ్, యాస బాబు, సింగారపు కృష్ణ, రొంటాల కోటేశ్వర్, నవీన్, మైదం కుమార్ ఉన్నారు.

15న 'ఊరుగొండ' జాతర

దామెర, జనవరి 5 : మండలంలోని ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవాలు ఈ నెల 7నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకుడు తూపురాణి శ్రీనివాసాచార్యులు ఆదివారం తెలిపారు. 10న స్వామి వారి కల్యాణ మహోత్సవం, 18వ తేదీన గ్రామాల్లో స్వామి వారి ఊరేగింపు ఉంటుందని అర్చకులు తెలిపారు.

నేటి గ్రీవెన్స్ రద్దు

హనుమకొండ, జనవరి 5 : కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మంత్రుల పర్యటన ఉన్న నేపథ్యంలో రద్దు చేస్తున్నామని, 13వ తేదీ సోమవారం యథావిధిగా గ్రీవెన్స్ జరుగుతుందని పేర్కొన్నారు.

సత్యసాక్షి శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

'తెలుగు శతక ప్రక్రియ'తో సమాజం ప్రభావితం

పోచమ్మమైదాన్, జనవరి 5: పన్నెండో శతాబ్దంలో మొదలైన తెలుగు భాష శతక ప్రక్రియ ఇప్పటి వరకు తన ప్రాధాన్యం కోల్పోకుండా సమాజాన్ని ప్రభావితం చేస్తున్నదని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, ప్రముఖ కవి బన్న ఐలయ్య అన్నారు. హనుమకొండలోని ప్రాక్టీసింగ్ పాఠశాలలో కవి చిదిరాల సుధాకర్ రచించిన సత్యసాక్షి శతకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచ శతకాలను కలిపి ఒకే సంచికగా మార్చి ప్రచురించడం ఈ శతకం ప్రత్యేకత అన్నారు. కేయూ తెలుగు అధ్యాపకుడు డాక్టర్ మంథని శంకర్ మాట్లాడుతూ సుధాకర్ అణగారిన వర్గాల నుంచి వికసించిన దశాధిక శతక కవి అని కొనియాడారు. పుస్తక సమీక్షకులుగా అష్టావధాని చేపూరి శ్రీరాం పుస్తక రచనలో రచయిత నైపుణ్యాన్ని వివరించారు. కవి సమ్మేళనంలో మడత భాస్కర్, కొండా యాదగిరి, కరుణాసాగర్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

నేడు ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం

హనుమకొండ, జనవరి 5 : మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సోమవారం జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి 10.50 గంటలకు ఆర్ట్స్ కాలేజీలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ఉదయం 11 గంటలకు ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పిల్లలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించే పార్కు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణంపై సమావేశంలో పాల్గొని సాయంత్రం 3 గంటలకు బయలుదేరుతారు.

యూనియన్ భవన స్థలాన్ని పరిరక్షించాలి

కాశీబుగ్గ, జనవరి 5: వరంగల్ నర్సంపేట రోడ్డులోని అజంజాహి మిల్లు కార్మికుల యూనియన్ భవన స్థలాన్ని పరిరక్షించి, కూల్చిన స్థలంలోనే నూతన భవనం నిర్మించాలని మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం భవన స్థలంలో 'మా నాన్న అజంజాహి మిల్లు కార్మికుడు' గ్రూప్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలతో నిరసన తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్‌కు ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల భవనాన్ని కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కృష్ణ, గంగుల దయాకర్, మాటేటి అశోక్‌కుమార్, గంజి సాంబయ్య, చిమ్మని గోపి, గంగుల ప్రణయ్, గూడూరు కృష్ణ, నున్న అప్పారావు, సిరబోయిన రాజు, బజ్జూరి వీరేశం, వెంకటస్వామి, పిట్టల ఉపేందర్, మామిడి ఈశ్వరయ్య, గడ్డం సత్యనారాయణ, రాజనర్సు, కొంతం రాజేందర్, కూచన రమేశ్, కుసుమ సారంగపాణి, దూడం అనిల్ పాల్గొన్నారు.

దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బిల్లా మహేందర్

హనుమకొండ, జనవరి 5 : దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బిల్లా మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహేందర్ అధ్యక్షతన దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో కార్యదర్శి నివేదికతో పాటు ఇటీవల బదిలీ అయిన కార్యవర్గ సభ్యుల స్థానంలో నూతన సభ్యులను ఎన్నుకొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీ వాసుదేవారెడ్డి, కోశాధికారిగా బొప్పి ఉమారాణి, ప్రచార కార్యదర్శిగా ఆకవరపు స్వరూప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మిట్టపల్లి శివాజీతో పాటు ఏ రమేశ్, బీ తిరుమలేశ్‌ను కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు కొన్నేండ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయని, ఆర్థికేతర అంశాలకు సంబంధించిన వివిధ డిమాండ్లను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కొల్లు నరసమ్మ, బోనగిరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కడుదుల సోమన్న, ఆర్ రవీందర్, మహ్మద్ ఫసిఉద్దీన్, చిగురుమామిడి రాజమౌళి, వీ రాజేంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనిక బజాజ్ 20వ వార్షికోత్సవం

20 వసంతాలు పూర్తయిన సందర్భంగా ములుగు రోడ్డులోని అనిక బజాజ్ షోరూంలో కేక్ కట్ చేస్తున్న జనరల్ మేనేజర్ గిరిధర్

వరంగల్, జనవరి 5 : వరంగల్ ములుగురోడ్డులోని అనిక బజాజ్ షోరూం ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సిబ్బంది ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. షోరూం జనరల్ మేనేజర్ గిరిధర్ రోడ్ ధరపై 90 నుంచి 99 శాతం వరకు లోన్ సౌకర్యం ఉందని తెలిపారు. డౌన్ పేమెంట్ రూ.4,999 నుంచి ప్రారంభమవుతుందన్నారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో అనిక బజాజ్ షోరూం 20 సంవత్సరాల నుంచి కస్టమర్ల మన్ననలు పొందుతూ ముందడుగు వేస్తున్నదన్నారు. అనిక బజాజ్‌లో జనవరి 20వ తేదీ వరకు లోన్ సౌకర్యం, మెగా ఎక్స్ఛేంజ్ ఆఫర్లు ఉన్నాయన్నారు. ఎంపిక చేసిన మోడల్స్‌పై రూ.10 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. బీఏసీఎల్ ద్వారా ఆన్

డిప్యూటీ సీఎం భట్టికి అధికారుల స్వాగతం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మొక్క అందజేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 5 : వరంగల్ పర్యటనలో భాగంగా వరంగల్ నిట్‌కు చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ నిట్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ప్రభుత్వ విప్ రామచంద్రూనాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతించారు. అనంతరం పోలీసులు డిప్యూటీ సీఎంకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

రైతు భరోసా మోసంపై నేడు నిరసన దీక్ష

శాయంపేట, జనవరి 5 : రైతుభరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు శాయంపేటలో సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రతి రైతుకూ రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఎకరాకు రూ.12వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చినందుకు దీక్ష చేపడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇచ్చేదాకా పోరాడుతూనే ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను రేవంత్ సర్కారు అమలు చేయకుండా మోసం చేస్తున్నదన్నారు. మోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు శాయంపేటలో రైతు భరోసాపై నిరసన కార్యక్రమం జరుగుతుందని, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డ్ మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డ్రైనేజీలు ఇలా.. మురుగునీరు పోయేదెలా?


బస్టాండ్ సెంటర్ సమీపంలో పూడుకుపోయిన డ్రైనేజీ

శాయంపేట, జనవరి 5 : శాయంపేటలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు శుభ్రంగా లేకపోవడంతో మురుగునీరు పోవడం లేదు. కొన్ని కాలనీలకు డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపై పారుతోంది. శాయంపేట బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న డ్రైనేజీని పారిశుధ్య సిబ్బంది కొన్నేళ్లుగా పట్టించుకోక పోవడంతో మట్టితో పూడుకుపోయింది. దీంతో మురుగు నీరు పోవడం ఇబ్బందిగా మారిందంటున్నారు. దోమలు పెరిగి స్వైరవిహారం చేస్తుండడంతో జనం అవస్థలు పడుతున్నారు. జ్వరాలు వ్యాపించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి పలుమార్లు చెప్పినా డ్రైనేజీలను శుభ్రం చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా డ్రైనేజీలోని చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

చైనా మాంజా విక్రయిస్తే 100కు కాల్ చేయండి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం : సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, జనవరి 5 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరవేయడానికి చైనా మాంజా నైలాన్, సింథటిక్ దారాలు వినియోగంపై నిషేధం విధిస్తూ సీపీ ఆదివారం ప్రకటన విడుదల చేశారు. చైనా మాంజా మనుషులతో పాటు పక్షులకు ప్రమాదకరమని, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఎవరైనా దీన్ని విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు రూ.2.62లక్షల విలువైన చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని కోరారు.

పెట్టుబడిదారీ వ్యవస్థకు మందు మార్క్సిజమే..

నయింనగర్, జనవరి 5 : దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం మార్క్సిజానికే సాధ్యపడుతుందని మార్క్సిస్టు అధ్యయనవేత్త నేదునూరి రాజమౌళి అన్నారు. బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో రాజకీయ అధ్యయన తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో భిక్షపతి, జ్యోతి, ఎల్లేశ్, సారంగపాణి, రాజు, సదానందం, శంకర్, వెంకట్రాజ్యం, సుదర్శన్, సంజయ్ పాల్గొన్నారు.

'పుష్ప' నటుడు కేశవకు సన్మానం

కేశవను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పరకాల, జనవరి 5 : పుష్ప సినిమా నటుడు కేశవను బీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. పట్టణంలో జరుగుతున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు అతిథిగా హాజరైన కేశవను ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల శివారులోని చిన్న కోడెపాక గ్రామానికి చెందిన కేశవ రానున్న రోజుల్లో మరిన్ని సినిమాల్లో నటించి మరింత పేరు సాధించాలని ఆకాంక్షించారు.

కొత్తకొండ జాతరకు నిరంతర బస్సులు

భీమదేవరపల్లి, జనవరి 5 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు హుజూరాబాద్ డిపో నుంచి నిరంతరాయంగా బస్సులు నడిపిస్తామని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఆదివారం జాతరలో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఏర్పాటు కోసం స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తకొండ జాతరకు హుజూరాబాద్ నుంచి వయా మణిక్యాపూర్, జీలుగుల, గోపాల్‌పూర్ మీదుగా బస్సులు నడుస్తాయని చెప్పారు. ఈ నెల 13,14,15వ తేదీల్లో 20 బస్సులను రోజుకు 120 ట్రిప్పుల చొప్పున నడిపిస్తామన్నారు. పెద్దలకు రూ. 50, పిల్లలకు రూ. 30 చొప్పున టికెట్ ధర ఉంటుందన్నారు. ఆర్టీసీ బస్ కండక్టర్ భద్రయ్య ఉన్నారు.

సంక్షమ పథకాలు వినియోగించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాజు

హసన్‌పర్తి, జనవరి 5 : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు డబ్బులను సంక్షేమ పథకాల ద్వారా వారికే ఖర్చు చేయాలని సీడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోటం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెగడపల్లిలో పెయింటర్, భవన నిర్మాణ మేస్త్రీల గ్రామస్థాయి సమావేశం ఆదివారం మేరుగు దాసు, చిలక కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకొని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవి, ప్రభాకర్, సారంగపాణి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కాజీపేట, జనవరి 5 : పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో 2004–2005 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు, 15 మంది ఉపాధ్యాయులు 20 ఏండ్ల తర్వాత పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితులందరు ఒక చోట కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి విజయ్‌కుమార్ తాను చదువుకున్న పాఠశాలకు రూ.50వేలు విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాంటోస్ పాల్గొన్నారు.

భాంజీపేట వాసికి డాక్టరేట్

నర్సంపేట, జనవరి 5 : మండలంలోని భాంజీపేటకు చెందిన కట్ల రాజేందర్ ఆదివారం డాక్టరేట్ పొందారు. హైదరాబాద్ చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీలో మెకానికల్ డిపార్ట్‌మెంట్ అండ్ సీడీఈటీపీ ఆపరేషన్స్‌లో పని చేస్తున్న రాజేందర్ 'మెకానికల్ క్యారెక్టరైజేషన్ అండ్ అప్టిమైజేషన్ ఆఫ్ మెటల్ మ్యాట్రిక్ కాంపోసిట్స్' అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించారు. ఈ మేరకు కాకతీయ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. రాజేందర్ కిట్స్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కే ఈశ్వరయ్య సమక్షంలో తన పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.